# ప్లాస్టిక్ నియంత్రణకుకృషి చేయాలి



- ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**టీ మీడియా , ఆగస్టు 8 మహబూబాబాద్:**
మహబూబాబాద్ ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈరోజు పట్టణంలోని వార్డులను, మార్కెట్, జక్షన్లు ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు, పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ వార్డులు మార్కెట్ జక్షన్లు ప్రాంతాలలో శానిటేషన్ చెయ్యాలని, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంట వెంటనే తరలించి, తడి చెత్త, పోడి చెత్త ను వేరు చేసి సెగ్రిజేషన్ చేయాలన్నారు,ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని,ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 15
పేజీలు : 3

శనివారం, ఆగస్టు 09, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## వానా కాలం.. జర పైలం

- అప్రమత్తతే రక్ష!

**టీ మీడియా ఆగస్టు 8 కామేపల్లి:**
మండలం లోని కొత్తలింగాల మరియు బర్లగూడెం గ్రామాలలోని, శుక్రవారం నాడు వినియోగదారులుకు దండేములుకు ఇనుప తీగలు కట్టడం వలన కలిగే నష్టాలును వివరించడం జరిగింది. తండలలో, కాలనీలో మరియు గ్రామాలలో విద్యుత్ ప్రమాదాలు గురించి మరియు ఇనుప తీగలు స్థానంలో నైలాన్ దారాలు వాడమని అవగాహనా కార్యక్రమం చేయడం జరిగింది. విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు, రైతులు, మూగ జీవాల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వానాకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం, విద్యుత్ వైర్లు తెగిపడడం, తీగలు కిందకు వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలకలం రేపుతున్న విష జ్వరాలు

-డెంగ్యూ వ్యాధితో మహిళ మృతి.
-నామమాత్రంగా పారిశుద్ధ్యం పనులు.



**టీ మీడియా, ఆగస్టు 8, కొణిజర్ల :**
వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలుగా వస్తున్న ప్రభుత్వ అధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించారని దీని కారణంగా గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయని దీని ఫలితంగా తనికెళ్ళ గ్రామంలో చెందిన కూచిపూడి హరిత 30 సంవత్సరాలు అనే గృహిణి వారం రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ గురువారం మరణించింది.ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి తనికెళ్ల గ్రామం తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వెంటనే ప్రారంభించాలని ఇంటింటికి సర్వే నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ ,సిపిఎం పార్టీ కొణిజర్ల మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం పారిశుధ్యంలో భాగంగా చెత్త సేకరించినందుకు అందించిన ట్రాక్టర్ కూడా తిరగటం లేదు. దీనిపై పలుమార్లు ప్రభుత్వ అధికారులు అడగ్గా ప్రభుత్వం ట్రాక్టర్ డీజిల్ బిల్లులు కూడా ఇవ్వటం లేదని నిర్ మొహమాటంగా సమాధానం ఇస్తున్నారు అని అన్నారు. ఈరోజు ఏదో నామమాత్రంగా ఒక రెండు బజార్లలో బ్లీచింగ్ పై పైన చల్లి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు.చనిపోయిన కూచిపూడి హరిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే స్పందించి 10 లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి పరిహారం ఇవ్వాలని కోరారు. ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మృతురాలికి 11 సంవత్సరాల బాబు ఉన్నాడు.ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు , చల్ల నారాయణ,యాస తిలక్ , వేముల సాంబశివరావు, పాపిట్ల ప్రసాద్, యాస ప్రభాకర్ రావు,వెంకయ్య పద్మిని తిలకం, కూచిపూడి హరిత,మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కూలిన బ్రిడ్జి



- తృటిలో తప్పిన పెను ప్రమాదం
- జాతీయరహదారిపై రాకపోకలు నిలిపివేత

**టీ మీడియా , ఆగస్టు 8ములుగు బ్యూరో :** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రానికి సమీపంలోని 163 జాతీయ రహదారిలో ఎస్సారెస్పీ కాలువపై ఉన్న వంతెన గురువారం రాత్రి అకస్మాత్తుగా కుంగిపోయింది. దీంతో అధికారులు అప్రమత్తమై వాహనాలను వేరే మార్గాల్లో పంపుతున్నారు. ములుగు నుంచి హనుమకొండ వెళ్లే వాహనాలను ములుగు మండలం జాకారం, అబ్బాపురం, రేగొండ, పరకాల మీదుగా మళ్లించారు. హనుమకొండ నుంచి ములుగు వైపు వెళ్లే వాహనాలను మల్లంపల్లి మండలం శ్రీనగర్?, పందికుంట మీదుగా జాతీయ రహదారి మీదుగా పంపిస్తున్నారు. అక్కడి నుంచి ములుగు-ఏటూరు నాగారం మార్గంలోకి వెళ్లేలా

మిగతా 3లో

## కల్తీ పెట్రోల్ కస్టమర్ ఆవేదన



**టీ మీడియా, ఆగస్టు 8 ,పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పెట్రోల్ బంక్ లో బానోతు రవి పెట్రోల్ బంక్ కు వెళ్లి పెట్రోల్ తీసుకొని ఇంటికెళ్లి తన బండిలో పోసి స్టార్ట్ చేయగా ఎంతసేపు చేసినా బండి స్టార్ట్ కాకపోవడం, పెట్రోలు చూస్తే మొత్తం వాటర్ కలిసి ఉండడంతో అవాక్కయ్యారు, వెంటనే బంకు దగ్గరకు వెళ్లి ఏంటి ఇలా ఉంది పెట్రోల్ అని పెట్రోల్ బంకు వారిని అడగ్గా వారు మీ ఇష్టం వచ్చింది చేసుకోకండి అని చెప్పారని కస్టమర్ వాపోతున్నారు, ఇలాంటి వారికి ఎలా పర్మిషన్లు ఇస్తున్నారు, అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు అంటున్నారు, ఇలాంటి బంకులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అంటున్నారు, సంబంధిత అధికారుల స్పందించి వెంటనే ఈ బంక్ పై చర్యలు తీసుకోవాలని ,మండలంలో ఉన్న వివిధ బంకులలో సుబ్లేడు లో ఉన్న బంక్ కి రూఫ్ సీలింగ్ లేదు , వాటర్ సదుపాయం లేదు వాహనదారులకి గాలి సౌకర్యం టాయిలెట్ సౌకర్యం లేదు బంకులో

మిగతా 3లో

## తెగిన ఎస్సారెస్పీ కాలువ

- కొట్టుకుపోయిన ప్రత్తి పంట



**టీ మీడియా, ఆగస్టు 8 ,పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్సారెస్పీ కాలువ తెగి నీటీ వరద ఉధృతికి పూత దశలో ఉన్న ప్రత్తి పంట కొట్టుకునిపోయి అపార నష్టాన్ని మిగిల్చిందని బాధిత రైతు లబోదిబోమంటున్నారు.మండల కేంద్రంలోని గిద్దబండ కిట్టు హొటల్ పక్కన గల ధరావత్ నరసింహారావు సుమారుగా ఎకరన్నరలో ప్రత్తి పంటను సాగు చేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఎస్సారెస్పీ కాలువ తెగడంతో నీటి వరదకి అర ఎకరం ప్రత్తి పంట కొట్టుకుపోయి రైతుకి బాధను మిగిల్చింది.పంట పెట్టుబడి కోసం వేల రూపాయలను అప్పు తెచ్చి పంట సాగు చేస్తుంటే వరద ప్రవాహానికి ప్రత్తి పంట ఆగమైందని తెలిపారు.అనేక సార్లు నీటి పారుదల సిబ్బందికి కాలువ సమస్యను విన్నవించినా సరే పట్టించుకోలేదని రైతు వాపోతున్నారు.ఇప్పటికే తెచ్చిన అప్పులకి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు

మిగతా 3లో



## పెద్దపులి సంచారం.. భయాందోళనలో ప్రజలు

**టీ మీడియా,ఆగస్టు8,కొత్తగూడ :** మహబూబాబాద్ జిల్లాలో పెద్దపులి సంచరించడం స్థానికంగా కలకలం రేపుతున్నది. కొత్తగూడ మండలంలోని జంగవానిగూడెం సమీప అడవుల్లో ఆవును పెద్దపులి మాటువేసి చంపినట్లు అటవీశాఖ అధికారులు వజహత్ తెలిపారు. పశువుల కాపరి సమాచారం అందించడంతో అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకొని పులి అడుగులుగా గుర్తించారు.సమీప అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు ధ్రువీకరిండంతో ఏజెన్సీలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా, అడవుల్లోకి ఎవరూ వెళ్లొద్దని అటవీ శాఖఅధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, మృతిచెందిన ఆవుకు కొత్తగూడ పశు వైద్యాధికారితో పంచనామా నిర్వహించారు.



## ఘనంగా మహాలక్ష్మి వ్రతాలు

**టీ మీడియా,ఆగస్టు8, సింగరేణి (కారేపల్లి):**

శ్రావణ శుక్రవారం సందర్భంగా కారేపల్లిలో మహాలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం శుభప్రదమనే నమ్మకంతో మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసుకున్నారు. తెల్లవారు జామునుండే అలయాలు, ఇండ్లలో సందడి నెలకొంది.

**రద్దీగా రాఖీదుకాణాలు**

రాఖీ పండుగతో కారేపల్లిలో రాఖీ దుకాణాలు రద్దీగా మారాయి. బస్టాండ్ సెంటర్‌లో దుకాణాదారులు తమ షాపు ముందు రాఖీల అమ్మకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోని రకరకాల రాఖీలను అమ్మకాలకు పెట్టారు. ఆడబిడ్డలు తమ సోదరులకురాఖీలు కట్టటానికి ముందస్తుగా రాఖీలను కొనుగోలు చేస్తుండటంతో రాఖీ, స్వీటు దుకాణాలు సందడిగా మారాయి.



## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పంచాయితి కార్యదర్శి రాజ్ కుమార్**

**టీ మీడియా, ఆగస్టు 8 ,పాలేరు ప్రతినిధి:**

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు మన ఇంటితో పాటుగా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచితే మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని పంచాయితి కార్యదర్శి పగడాల రాజ్ కుమార్ అన్నారు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత,పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నివాస గృహాల మధ్య ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించాలని,టైర్లు,కొబ్బరి బోండాలు,కూలర్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు.నిలువ ఉన్న నీటిలో దోమలు ఆవాసాలుగా ఏర్పడి వృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాల బారినపడకుండా ప్రజలు దోమల తెరలు వాడాలని వివరించారు.గ్రామాల్లోని వీధులన్ని కలియ తిరుగుతూ బ్లీచింగ్ చేయించారు.నీటి కుంటలు,పాత బావుల్లో ఆయిల్ బాల్స్ వదిలారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కూరపాటి లత,దోమల సత్యవతి,మోటమర్రి నాగేంద్ర,అంగన్వాడీ కార్యకర్త నెల్లుట్ల పుష్పావతి,పంచాయితి సిబ్బంది గుర్వయ్య,రాధ, గంటా రాజ్ కుమార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి మరమ్మతులు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

**- పాల్గొన్ననున్నా. నాగేశ్వరరావు**

**టీ మీడియా ఆగస్టు.8 కామేపల్లి:**

ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూరు వరకు దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి వేయాలని.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రహదారులు మరమ్మతులు చేయాలని సిపిఎం కామేపల్లి మండల కమిటీ ఆద్వర్యంలో లాలియతండా నుండి కెప్టెన్ బంజర క్రాస్ రోడ్డు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈపాదయాత్రలో గుంటల వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరరావు మాట్లాడుతూ ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూర్ వరకు రోడ్డు గుంటలు ఏర్పడి సుమారు ఐదు సంవత్సరాలు అయింది.ఈగుంటలలో ప్రయాణిస్తున్న అనేక మంది ప్రమాదానికి గురయినారు.కొంతమంది మృతిచెందారు. అయిన సంభంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు.ఈప్రాంతంలో ఇల్లందు, వైరా రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కళ్ళున్న కబోదుల్లాగా ప్రయాణాలు చేస్తున్నారు. ప్రజల ఓట్లు ప్రజాప్రతినిధులకు కావాలి ప్రజల సమస్యలు పట్టవా అన్నారు. ప్రజలకోసం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఎన్నోసార్లు రహదారులు మరమ్మతులు చేయాలని ధర్నా లు చేసి ఎమ్మెల్యే లకు,అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యను ట్టించుకోవడం లేదన్నారు.ప్రస్తుతం పాదయాత్ర, రాస్తారోకో చేశాము సమస్య పరిష్కారం కాని యెడల మండల వ్యాప్తంగా జన సమీకరణ చేసి అమరణ నిరహాణ దీక్ష చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బొంతు.రాంబాబు, జిల్లా



కమిటీ సభ్యులు దుగ్గి. కృష్ణ,కొండబోయిన. నాగేశ్వరరావు తాళ్ళపల్లి. కృష్ణ,సుంకర.సుధాకర్ సిపిఎం మండల కార్యదర్శి అంబటీ.శ్రీనివాసరెడ్డి,కారేపల్లి మండల కార్యదర్శి నరేందర్,సిపిఎంసీనియర్నాయకులువింజం.నాగ భూషణం,బాదావత్.శ్రీను,సిపిఎంఅడపా.ఉపెంద ర్,కిన్నెర.రామచంద్రయ్య,వైరా నియోజకవర్గ నాయకులు వజ్జారామారావు,సకినాల.శ్రీనివాస్, రాంబాబు, వీరస్వామీ, రామా,రవి తదితరులు పాల్గొన్నారు.



## మాంటిసోరి స్కూల్‌లో రక్షాబంధన్ సంబరాలు

**టీ మీడియా,ఆగస్టు8, సింగరేణి (కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలో గల మాంటిసోరి స్కూల్‌లో రక్షాబంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో అందంగా తయారయ్యి, ఒకరికి ఒకరు రాఖీలు కట్టి, నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష అంటూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ళ అనుబంధం, ప్రేమ, పరస్పర రక్షణ భావాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాఖీ కట్టిన తరువాత విద్యార్థులు మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మినీ జో జో మాట్లాడుతూ ఇటువంటి పండుగలు పిల్లల్లో స్నేహభావం, ఐక్యత, బాధ్యతలు, సాంప్రదాయాల పట్ల గౌరవం పెంచుతాయని పేర్కొన్నారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ రాఖీ వేడుకను మరింత సంబరంగా సాగింది.

## గుడుంబా స్థావరాలపై దాడులు



**టి మీడియా, ఆగస్టు 8, పినపాక ప్రతినిధి:** బూర్గంపాడు మండల కేంద్రంలో గత వారం రోజులుగా తెలంగాణ,ఆంధ్రా సరిహద్దుల్లో రెండు రాష్ట్రాల అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులకు రైతుల ఫిర్యాదు అందడంతో దాడులు చేసి పెద్ద మొత్తంలో పానకం డ్రంబులు,సారా తయారీ సామాగ్రి ధ్వంసం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం భద్రాచలం అబ్కారీ శాఖ సిఐ రహీమున్నిసాబేగం బృందం ఆంధ్రా,తెలంగాణ సరిహద్దుల్లో మెరుపు దాడులు నిర్వహించి సుమారు 30 కి పైగా పానకం డ్రమ్ములు, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి దగ్ధం చేశారు. ప్రజలు హానికర గుడుంబా సేవించవద్దని,తరచూ దాడులు నిర్వహిస్తూనే ఉంటామని,తయారీ అమ్మకాలు చేసే వారు పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ రహీమున్నిసా బేగం అన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అలీమ్ కానిస్టేబుళ్లు బాబు, వీరబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం కలిగించాలి

**-సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**టీ మీడియా,ఆగస్టు8,ఖమ్మం:**ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పాల్గొన్నారు.



## దివ్యాంగుల మహాసభను జయప్రదం చేయాలి

**-కృష్ణ ఇసంపల్లి**

**టి మీడియా, ఆగస్టు 8, పినపాక ప్రతినిధి:**ఈ నెల 10న పినపాకలో జరిగే దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆసరా పెన్షన్ల పెంపు కొరకు పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం అడ్డ రోడ్డులో వృద్ధుల, వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ,ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు, ఇతర ఆసరా పెన్షన్లు రూ 4000 రూపాయలు ,తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000 రూపాయలు వెంటనే ఇవ్వాలని, హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, కంచుగట్ల వెంకన్న, గోపి కాంతారావు, ఇసంపల్లి కన్నయ్య, ఎస్కే తాజ్,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మురికిపూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే : ఆర్జేసి కృష్ణ

**టిమీడియా, ఆగస్టు 8, ఖమ్మం:**

బీసీ కులస్తులకు పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.మున్నూరు కాపు కులస్థుల సమావేశం శుక్ర వారం కృష్ణ నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు మిగతా బీసీ కులస్తులను కలుపుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించేలా కృషి చేయాలన్నారు.మిగతా కులాల సహకారం తో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానమే లక్ష్యం గా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరుకాపుల కు ఎన్నికల్లో సముచిత స్థానాలు కేటాయించాలని,అప్పుడే ఆయా పార్టీల కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.దీనిపై కార్యాచరణ రూపొందించేందుకు త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మూలగుండ్ల శ్రీహరి,ఉప్పు మోహన్ రావు, చౌడవరపు వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం,గీతా వెంకన్న,కనకం జనార్దన్, మాటేటి రామారావు కనకం భద్రయ్య, మాటేటి నాగేశ్వరరావు,యర్రా అప్పారావు తోట శేఖర్, కోయిల వీరభద్రం, బండి నవీన్ ,మాటేటి రవి, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## దేవమణికి అంతర్జాతీయ అవార్డులు

**టి మీడియా, ఆగస్టు 8,పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన గాన కోకిల తాళ్లూరి దేవమణి రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,21వ సెంచరీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లను స్వంతం చేసుకుంది. ఆదివారం ఖమ్మంలోని శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ వారి అనుమతి కోరి నిర్వహించిన కార్యక్రమంలో మధుర గాయని జానకి ఆలపించిన గీతాల నుండి 111 పాటలను ఎంపిక చేసుకుని 20 మంది గాయకులతో, నిర్విరామంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సుదీర్ఘ గానలహరి కార్యక్రమం అశేష ప్రేక్షకుల సమక్షంలో విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంను వీక్షించిన కళాకారులు, అభిమానులు, కళాపోషకులు దేవమణిని ఎంతగానో అభినందించి, ఆమె గాత్రం జానకమ్మ గాత్రానికి సరి జోడీగా ఉందంటూ ప్రశంసలు తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ హారిక జ్యోతి ప్రజ్వలన చేసి ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, గాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి దేవమణి కృతజ్ఞతలు తెలుపుతూ, మీ అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని ఆకాంక్షించారు.




## ఫోటో , వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నిక

**అధ్యక్ష,కార్యదర్శులుగాకోటేశ్వరరావు, అశోక్**

**టీ మీడియా,ఆగస్టు 8, ముదిగొండ :**
ముదిగొండ మండల కేంద్రంలోని శుక్రవారం మచ్చా వీరయ్య భవనంలో జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో ఫోటో%ు%వీడియో మండల అసోసియేషన్ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియలు రెండు ప్యానల్ లో భాగంగా పోటీలో,1.ఒక ప్యానల్ నుంచి బొడ్డు వీరబాబు(ఆటో గుర్తు)2.రెండో ప్యానల్ నుంచి సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) పోటీపడటం జరిగింది.40 ఓట్లు పోలవ్వగా బ్యాట్ గుర్తు అభ్యర్థికి 26 ఓట్లు,ఆటో గుర్తు అభ్యర్థికి.14ఓట్లు రావడం జరిగింది.12 ఓట్ల మెజారిటీతో సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) విజయం సాధించారు. అధ్యక్షులు సామల కోటేశ్వరరావు మాట్లాడుతూ దీనికి సహకరించిన ముదిగొండ మండల ఫోటోగ్రాఫర్ సభ్యులందరికీ, ఫోటోగ్రాఫర్ మిత్రులందరికీ ధన్యవాదాలు,అసోసియేషన్ అభివృద్ధి పట్లా, ఫోటో %ు%వీడియో గ్రాఫర్ల సమస్యలపై బాధ్యతతో దృష్టి సారిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్,జిల్లా కోశాధికారి తిరుపతి రావు,ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు,జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు,దామోదర్ పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సభకు అపూర్వ స్పందన




**టీ మీడియా , ఆగస్టు 8,మహబూబాబాద్:**
మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమమే లక్ష్యంగా (టిడబ్ల్యూజేఏ ) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన 'గిరిజన జర్నలిస్టుల జిల్లా ద్వితీయ మహాసభ' విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన రిపోర్టర్లు హాజరై తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి భూక్య రవి రాథోడ్ మరియు జిల్లా మాజీ ఐఎంఎ అధ్యక్షుడు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూలస్తంభం లాంటిదని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తెస్తున్న గిరిజన జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని" అన్నారు.ఐజెయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మరియు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ...గిరిజన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న మరియు సభా నిర్వాహకులు, టిడబ్ల్యూజేఏ జిల్లా కన్వీనర్ బానోతు లక్ష్మణ్ నాయక్ లు మాట్లాడుతూ, "జిల్లాలోని గిరిజన జర్నలిస్టులకు అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటి సాధన కోసమే ఈ మహాసభను ఏర్పాటు చేశామని" తెలిపారు. ఐక్యంగా పోరాడితేనే హక్కులను సాధించుకోగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి సి డి ఓ విజయ, ఐజెయు జిల్లా కార్యదర్శి గాదేపల్లి శ్రీహరి, టీఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ధీర్, టియుడబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా కోకన్వీనర్ గాదేపల్లి శేఖర్, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కోశాధికారి తేజావత్ భీముడు నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి శాంతి కుమార్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భిమానాయక్, ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మణ్ నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కేలోత్ సాయికుమార్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్య ప్రకాష్, డాక్టర్ వివేక్ వ్యక్తిగత సహాయకుడు గుగులోత్ శివ నాయక్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పల్లె బాట



**టీ మీడియా,ఆగస్టు 8, ముదిగొండ**
:ముదిగొండ మండల పరిధిలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిరుమర్రి, గోకినేపల్లి గ్రామాలలో "పల్లెబాట" కార్యక్రమాన్ని మరియు గోకినపల్లి గ్రామంలో వ్యవసాయ రైతులతో " విద్యుత్ శాఖ పొలంబాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఇ బి.రామకృష్ణా రావు ఏఈ ముదిగొండ యం.శ్రీనివాస్ ఏఈ/పమ్మి వి.నారాయణ మరియు స్థానిక విద్యుత్ వినియోదారులు, రైతులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతుల తో నేరుగా మాట్లాడం జరిగింది. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పరికరాలతో పనిచేసేటప్పుడు విద్యుత్ లైన్ లోని వస్తువులతో పనిచేసేటప్పుడు ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరడం జరిగింది అదేవిధంగా గృహ వినియోగలు తమ యొక్క బట్టలను ఆరవేసేటప్పుడు విద్యుత్తు తీగలను/ ఇనుప తీగలను వాడకూడదని ఇన్సులేటెడ్ వైర్లను గాని నైలాను తాళ్ళను గాని వాడుకొని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. గృహ వినియోగదారులకు నైలాన్ వైరులు అందజేసి వాటి ఉపయోగాలను తెలపడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ రైతులు కూడా కెపాసిటీర్లు వాడాలని సొంతంగా ట్రాన్సఫారమర్స్ మరమ్మతులు చేయడం కానీ చేయవద్దని కోరారు. ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇండ్ల మీద నుంచి వెళ్లే వైర్లను తీసి పక్కకు వేసే పనులు మరియు గ్రామాల్లో కొత్తగా గృహ వినియోగదారులకు ఎల్టీ ఎక్స్టెన్షన్ చేసేటటువంటి పనులు జరుగుతూ ఉన్నాయి అదేవిధంగా స్తంభాల మధ్య దూరం ఎక్కువగా వుండి ప్రమాదకరంగా ఉన్న చోట మిడిల్ పోల్స్ వేయడం మరియు పాడైపోయిన స్తంభాలను మార్చడం వంటి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

## 11న జాతీయ అప్రెంటీస్ మేళా

**టీ మీడియా, ఆగస్టు 8, మహబూబాబాద్:**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదివి ఐటీఐలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈనెల 11న ఉదయం 11 గంటలకు జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్ బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు వివిధ రకాల కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ. లల్లో ఉత్తీర్ణత పొందిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హత, ఆసక్తి గల వారు అప్రెంటీస్ పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆధార్ కార్డ్, ఫొటో, ఐటీఐ మెమో, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ సమర్పించాలని వివరించారు. ఎంపిక అయిన వారికి కంపెనీ వారు శిక్షణ పూర్తి చేసిన తరువాత ఉపాది కల్పిస్తారని కావున జిల్లాలో ఉన్న ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు

**-ఎంపీడీవో- మల్లెల రవీంద్ర ప్రసాద్**



**టీ మీడియా,ఆగస్టు8, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి మండలం గేట్ కరేపల్లి గ్రామపంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. పచ్చదనం పెంపుదల, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ (ఎం పి డి ఓ) పాల్గొననున్నారు.గ్రామపంచాయతీ పరిధిలోని ఖాళీ ప్రదేశాలు, రోడ్లకు ఇరువైపులా, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించగా, నీటి సరఫరా, కంచెల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలంతా మొక్కలు నాటి వాటిని కాపాడే బాధ్యత తీసుకోవాలని, వృక్షారోపణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని పిలుపునివ్వనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలని వారన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరావు ,సెక్రటరీ పార్వతి, టీఏ వెంకటేశ్వర్లు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ కస్టమర్

ఒకరోజు పెట్రోల్ ఉంటే ఒక రోజు ఉండదు ఇష్ట తీరుగా నడుపుతున్న యజమాన్య సరైన సదుపాయాలు లేకపోవడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఇలాంటి బంకులు పై చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు ఒకసారి మండలంలో ఉన్న బంకులను క్వాలిటీ చెక్ చేసి కల్తీ జరిగేటైతే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## తెగిన ఎస్సారెస్పీ కాలువ

పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ సభ్యులంతా కలిసి రెక్కల కష్టం చేసి పంటను పండిస్తుంటే వరద ఉధృతి తీవ్ర నష్టాన్ని కలిగించిందని,తెలంగాణ ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు నరసింహారావు కోరారు.అదే నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి తెగిన కాలువకి మరమ్మతులు చేయించాలని తెలియజేశారు.

## కూలిన బ్రిడ్జి

మళ్లించారు.ఏటూరు నాగారం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలు, లారీలను ములుగు మండలం జంగాలపల్లి నుంచి పాలంపేట, గణపురం మీదుగా భూపాలపల్లి, హనుమకొండ వైపు పంపుతున్నామని అధికారులు వివరించారు. ఆర్టీసీ డిపో ఎండీ రవి చందర్? కూలిన బ్రిడ్జిని పరిశీలించారు. ఆర్టీసీ బస్సులు సుముఖంగా ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు వెళ్లి శ్రీనగర్? రామచంద్రపూర్? వెంకటేశ్వర్లపల్లి భూపాల్?నగర్? గ్రామం మీద నుంచి 163 నేషనల్? హైవే పైకి చేరుకుంటాయని తెలిపారు.

**గుత్తేదారు నిర్లక్ష్యంతోనే**

నిత్యం వేల వాహనాలు తిరిగే వంతెన కుంగడానికి దాని పక్కనే కొత్త వంతెన నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు నిర్లక్ష్యమే కారణమని మల్లంపల్లి మండలవాసులు ఆరోపిస్తున్నారు. 1985–86లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్? ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. ఆనాడు నిర్మించిన వంతెన 163 జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో పాత వంతెనకు మద్దతుగా ఉన్న మట్టిని ఇష్టారాజ్యంగా జేసీబీలతో తోడటం వల్ల క్రమక్రమంగా వంతెన కుంగుబాటుకు గురైంది. వంతెన ప్రమాదకరంగా ఉందని తెలిసిన కూడా ఇంజినీర్లు అప్రమత్తం కాలేదు.

ఆరు నెలల్లో ప్రారంభం కానున్న మేడారం జాతరకు బ్రిడ్జి పనులు పూర్తి అవుతాయానన్న అనుమానాలు ఉన్నాయి. ఎండాకాలంలో జరగవలసిన పనులు వర్షాకాలంలో ప్రారంభించడంతో వర్షాలతో పాటు అధిక లోడుతో వెళుతున్న వాహనాలతో కుంగిపోయిందని ఆర్? అండ్? బీ డీఈ కల్లెపు కిరణ్? కుమార్? తెలిపారు. ఈ బ్రిడ్జిపై మరోపక్క పది మీటర్ల వెడల్పుతో అవే కాలువపై తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఇప్పుడు నిర్మాణం చేపట్టే బ్రిడ్జి మేడారం జాతరకు అందే విధంగా చకచకా పనులు చేస్తామని ఆయన వివరించారు.